ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వం ఎల్లప్పుడూ అంత్యోదయ స్ఫూర్తితోనే పనిచేస్తోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం అమలులోకి వచ్చినప్పటి నుండి దేశంలో 4 కోట్లకు పైగా ఇళ్లను నిర్మించామని గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ తెలిపారు.

3. ఆకాశవాణి ఈరోజు 90 వసంతాల వేడుకలు జరుపుకుంటోంది.

4. కర్ణాటక, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్ సిక్కిం ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

----------------------------------

**PM- GARIB KALYAN**

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సాగించిన 12 ఏళ్ల ప్రయాణాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రముఖంగా ప్రస్తావించారు. భారత్ అనేక మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ అంత్యోదయ స్ఫూర్తితోనే పనిచేస్తోందని, దశాబ్దాలుగా వెనుకబడిన వారికి అభివృద్ధి ఫలాలు అందేలా చూడటమే తమ నిరంతర ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. జన్ ధన్ ఖాతాలు, ప్రత్యక్ష నగదు బదిలీ, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రతి పథకం ప్రజలకు అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే రూపుదిద్దుకున్నాయని ప్రధాన మంత్రి చెప్పారు. పేదలకు మెరుగైన

జీవన ప్రమాణాలను అందించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించిందని కూడా ఆయన అన్నారు.

ప్రత్యక్ష నగదు బదిలీ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సహాయం నేరుగా, పారదర్శకంగా ప్రజలకు చేరుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాలు అవినీతిని అరికట్టాయని, సామర్థ్యాన్ని పెంపొందించాయని, పాలనపై నమ్మకాన్ని బలోపేతం చేశాయని చెప్పారు. గరీబ్ కల్యాణ్ పథకం మానవ సాధికారతకు, వికసిత్ భారత్ కలని సాకారం చేసే దిశగా ఒక సామూహిక ఉద్యమంగా మారిందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**----------------------------**

**GARIB KALYAN-CHOUHAN**

12 ఏళ్ల కాలం దేశవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది నిరుపేద, వెనుకబడిన కుటుంబాల జీవితాలలో భద్రత, ఆత్మవిశ్వాసానికి సంబంధించిన ఒక కొత్త అధ్యాయమని నిరూపితమైందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన, ఉజ్వల యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన వంటి కార్యక్రమాలు కష్టకాలంలో ఉన్న కోట్ల మంది కుటుంబాలకు ఎంతో బలాన్ని చేకూర్చాయని మంత్రి చెప్పారు.

**NSD**

**----------------------------**

**MANOHAR-PM AWAS**

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు దేశంలో నాలుగు కోట్లకు పైగా ఇళ్లను నిర్మించామని గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ తెలిపారు. మరుగుదొడ్లు, LPG, కుళాయి నీటి కనెక్షన్ల వంటి ప్రాథమిక

సౌకర్యాలను కల్పించామని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఇది లక్షలాది కుటుంబాల జీవితాల్లో భద్రతను, కొత్త ఆశలను నింపడానికి సహాయపడిందని అన్నారు. గత 12 ఏళ్లలో దేశ సమగ్ర అభివృద్ధి కొత్త వేగాన్ని పుంజుకుందని, గరీబ్ కల్యాణ్ యోజన ప్రపంచానికే ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచిందని మంత్రి చెప్పారు.

**NSD**

-----------------------------

**BIRLA-CONCLAVE**

ప్రజల భాగస్వామ్యం, ఆవిష్కరణలు, సామూహిక సంకల్పం ద్వారానే 'వికసిత్ భారత్ 2047' స్వప్నం సాకారమవుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ ఆయన.... అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి అందేలా చూడాలంటే వ్యవస్థాపకత, దేశ నిర్మాణం పరస్పరం పని చేయాలని చెప్పారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారే పథంలో అందరినీ కలుపుకుపోయే సామాజిక బాధ్యత, క్రియాశీలక ప్రజా భాగస్వామ్యం మార్గదర్శకాలుగా ఉండాలని స్పీకర్ అన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ... విద్యావంతులు, నైపుణ్యం కలిగిన, సాంకేతికంగా సాధికారత సాధించిన యువతే వికసిత్ భారత్ 2047 కు మూలస్తంభమని అన్నారు.

భారత్ ను ప్రపంచ అగ్రగామిగా నిలిపేందుకు - ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సరికొత్త సాంకేతికతలను అవలంభించాలని యువతకు పిలుపునిచ్చారు. భవిష్యత్ లో యువత ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే వారిగా మారాలని కోరారు.

**NSD**

-----------------------------

**AKASHVANI 90 YEARS**

ఆకాశవాణి ఈరోజు 90 వసంతాల వేడుకలను జరుపుకుంటోంది. 1936 జూన్ 8వ తేదీన 'ఇండియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్' పేరును ఆల్ ఇండియా రేడియోగా మార్చారు. దేశ సాంస్కృతిక, సమాచార, ప్రసార రంగాల చరిత్రలో ఈ రోజు ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోయింది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆల్ ఇండియా రేడియో వేగంగా విస్తరించింది. 1956లో దీనికి ఆకాశవాణి అనే పేరు పెట్టారు. నేడు ఆకాశవాణి దేశవ్యాప్తంగా 591 స్టేషన్లను నిర్వహిస్తూ, దేశ జనాభాలో 98 శాతానికి పైగా చేరువైంది. ఇది ప్రస్తుతం 23 భాషలు, 146 మాండలికాలలో ప్రసారాలను అందిస్తోంది. ఆకాశవాణి విదేశీ సేవల విభాగం 100 కంటే ఎక్కువ దేశాలకు ప్రసారాలను అందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్వరాన్ని వినిపిస్తోంది. విదేశాల్లోని భారతీయులతో అనుసంధానమవుతోంది. 'బహుజన హితాయ, బహుజన సుఖాయ' అనే ఉన్నతమైన ఆదర్శాలకు అనుగుణంగా, ఆల్ ఇండియా రేడియో వార్తా సేవల విభాగం రేడియో ప్రసారాలలో అత్యున్నత వృత్తిపరమైన విలువలు ప్రమాణాలకు కట్టుబడి... విభిన్న భౌగోళిక ప్రాంతాలు కలిగిన ఈ సువిశాల దేశంలో ప్రతి పౌరుడికి 24 గంటలూ అన్ని ప్రధాన భాషలు, మాండలికాలలో వార్తలను, విశేషాలను అందించడానికి నిత్యం కృషి చేస్తోంది.

**NSD**

-----------------------------

**RIJIJU - AKASHVANI**

ఆకాశవాణి 90 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శుభాకాంక్షలు తెలిపారు. నేడు దేశం మొత్తం ఆకాశవాణితో అనుసంధానమై ఉందని అన్నారు. ఆకాశవాణి ద్వారా 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' అనే భావన మరింత బలోపేతం అవుతోందని మంత్రి పేర్కొన్నారు.

**Byte - Kiren Rijiju**

**NSD**

----------------------------

**WB-AB PM-JAY**

ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అమలు చేయనుంది. ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం కోసం నేషనల్ హెల్త్ అథారిటీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈరోజు ఒక అవగాహనా ఒప్పందం పై సంతకాలు చేస్తాయి. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి సమక్షంలో న్యూఢిల్లీలో ఈ ఒప్పందం జరగనుంది.

దేశవ్యాప్తంగా ఉన్న పౌరులందరికీ సమానమైన, సులభంగా అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించే క్రమంలో ఈ పరిణామం ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ అమలు ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది అర్హులైన లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నుండి ఆర్థిక రక్షణ లభించడంతో పాటు, దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు వీలవుతుంది. అలాగే, నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలను పొందడం ద్వారా ఇది రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది.

**NSD**

----------------------------

**IMD WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్ సిక్కిం ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కొంకణ్, గోవా, లక్షద్వీప్, మధ్య మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి పేర్కొంది. మరోవైపు, కోస్తా ఆంధ్రప్రదేశ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ,

పంజాబ్, రాజస్థాన్‌లలోని కొన్ని ప్రాంతాలలో ఈ రోజు వడగాల్పుల తీవ్రత ఉంటుందని ఆ శాఖ పేర్కొంది.
దేశంలో రుతుపవనాలు ముందుకు సాగుతుండటంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వడగాల్పులు కొనసాగుతాయని IMD తెలిపింది.

**NSD**

----------------------------

**PANCHAYATI RAJ-WORKSHOP**

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రేపు 'ఆత్మనిర్భర్ పంచాయితీ కార్యక్రమం'పై పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఒక అవగాహన సదస్సును నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ హాజరవుతారు. గుజరాత్ లోని అర్హత కలిగిన గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనుసంధానిస్తూ, ఈ వర్క్ షాప్‌ను హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిస్తారు.

**NSD**

----------------------------

**BS DP-1 08.06.2026**

**PM- GARIB KALYAN**

Prime Minister Narendra Modi today highlighted the government's 12-year journey of welfare for the poor. In a social media post, he said that India has witnessed many transformations and at the core of these changes is Garib Kalyan and the downtrodden. He said the government has always been inspired by Antyodaya, and the effort has always been to ensure that the benefits of development reach those who were left behind for decades. The Prime Minister underlined that every initiative like Jan Dhan accounts, Direct Benefit Transfer (DBT), Swachh Bharat, PM Awas Yojana, Jal Jeevan Mission and Ayushman Bharat has been driven by the objective of ensuring dignity and opportunity to people. He also said that technology has played

a vital role in ensuring a better quality of life for the poor.

Mr Modi said that through Direct Benefit Transfer and digital platforms, support is reaching people directly and transparently. He said these initiatives have reduced leakages, improved efficiency and strengthened trust in governance. The Prime Minister said that the journey of Garib Kalyan has become a collective movement towards human empowerment and realising the dream of a Viksit Bharat.

**<><>AMAN/0945 HRS**

**SJ MP-1 08.06.2026**

**AKASHVANI 90 YEARS**

Akashvani is celebrating its 90 years today. This day, on June 8th 1936, the Indian State Broadcasting Service was renamed All India Radio (AIR). This red letter day marks a special moment in the cultural, information and broadcasting history of the country, where a voice was born that would echo through generations.

Post-independence, AIR expanded rapidly, adopting the name **Akashvani** in 1956. Today, Akashvani operates 591 stations, reaching 98 percent of India's population, broadcasting in 23 languages and 146 dialects. Akashvani's External Services Division broadcasts to over 100 countries, projecting India's voice globally and connecting with the diaspora. Living up to its noble ideals of **Bahujan Hitaya, Bahujan Sukhaya**, the News Services Division (NSD) of AIR strives to provide news and views to every dweller in this vast country in varied terrains, 24X7, in all major languages and dialects, while adhering to highest professional ethics and standards in Radio Broadcasting.

**<><>AMAN/0754 HRS**

**BS DP08.06.2026**

**MANOHAR-PM AWAS**

Housing and Urban Affairs Minister Manohar Lal has said that more than four crore houses have been constructed and equipped with basic facilities such as toilets, LPG, and tap water connections under the Pradhan Mantri Awas Yojana since the implementation of the scheme. In a social media post, the Minister described this achievement as an unprecedented transformation of country's housing sector. He said that this has helped in instilling dignity, security, and new hope in the lives of millions of families.

The Union Minister underlined that in the past 12 years under the leadership of Prime Minister Narendra Modi, country's inclusive development has gained new momentum, making the model of Garib Kalyan an inspiring example for the world.

**PRIYA/1059 HRS**

**BS 08-06-2026**
**PANCHAYATI RAJ-WORKSHOP**

Ministry of Panchayati Raj will organize an outreach workshop on Atmanirbhar Panchayat Programme at Gandhinagar in Gujarat tomorrow. Secretary of Ministry of Panchayati Raj Vivek Bharadwaj will attend the programme. The workshop will be held in a hybrid mode, connecting eligible Gram Panchayats and Block Panchayats across Gujarat through video conferencing. The primary focus of the workshop is to directly engage with Gram Panchayat and Block Panchayat-level leaders across Gujarat.

**PRIYA/1056 HRS**

**BS DP-I 08-06-2026**
**RIJIJU - AKASHVANI**
Minority Affairs Minister Kiren Rijiju has extended his best wishes to Akashvani on the occasion of the completion of 90 glorious years. In a video message, Mr Rijiju said, today the entire nation is connected with Akashvani. He said that through Akashvani, the spirit of Ek Bharat, Shreshtha Bharat is being strengthened.

(**Byte - Kiren Rijiju)**

**DIPENDRA/1035**

**BS DP-1 08.06.2026**

**GARIB KALYAN-CHOUHAN**

Rural Development Minister Shivraj Singh Chouhan said that the 12 years of welfare of the poor have proven to be a new chapter of dignity, security, and self-confidence in the lives of crores of deprived poor families across the country. Mr Chouhan highlighted initiatives such as the Pradhan Mantri Jan-Dhan Yojana, the Ujjwala Yojana, the Pradhan Mantri Awas Yojana, the Jal Jeevan Mission, Ayushman Bharat, and Pradhan Mantri

Garib Kalyan Anna Yojana provided strength to crores of families in difficult circumstances. He said that these 12 years have written a new chapter of hope, opportunity, and self-confidence in the lives of the poor and deprived.

**<><>AMAN/1111 HRS**

**SJ** **MP-I**
**08.06.2026**

**NEW WB-AB PM-JAY**

West Bengal is set to become the **36th State and Union Territory** in the country to implement Ayushman Bharat Pradhan Mantri Jan Arogya Yojana (AB PM-JAY), which is the world's largest publicly funded health assurance scheme.

National Health Authority and Government of West Bengal will sign a Memorandum of Understanding **today** for the implementation of AB PM-JAY in the State. The MoU will be signed in New Delhi in presence of Union Minister for Health and Family Welfare J.P. Nadda and West Bengal Chief Minister Suvendu Adhikari. The development marks a major milestone in the journey towards achieving equitable and accessible healthcare for all citizens across the nation. The implementation of AB PM-JAY in West Bengal is expected to extend financial protection against catastrophic health expenditure to millions of eligible beneficiaries in the State while enabling seamless portability of healthcare benefits across the country. It will also strengthen the State's healthcare ecosystem by enhancing access to quality and affordable healthcare services.

Ayushman Bharat PM-JAY provides health cover of up to five lakh rupees per family per year for secondary and tertiary care hospitalization to eligible beneficiaries. Since its launch, the scheme has emerged as a cornerstone of India's healthcare transformation, reducing out-of-pocket expenditure and improving access to quality treatment through a vast network of empanelled public and private hospitals.

CB/**ANAND/0429**

**SJ** **MP-I**
**08/06/2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has said that certain regions of the country will experience rainfall as the monsoon progresses, while other areas will continue to endure heatwave-like conditions. The weather agency forecast heavy to very heavy rainfall with isolated extremely heavy Rainfall at isolated places over Coastal Karnataka today. Interior Karnataka, Kerala, Mahe, Sub Himalayan West Bengal and Sikkim are likely to experience heavy to very heavy rainfall. IMD further predicted heavy rainfall at isolated places over Arunachal Pradesh, Assam, Meghalaya, Konkan, Goa, Lakshadweep, Madhya Maharashtra, Nagaland, Manipur, Mizoram and Tripura, Tamil Nadu, Puducherry and Karaikal. Meanwhile, weather agency has said that Coastal Andhra Pradesh, Haryana, Chandigarh, Delhi, Punjab and West Rajasthan will witness heat wave conditions at isolated places today.

**<><>AMAN/0609 HRS**